
# మతితప్పిన కాకులు

ఐ.ఎ. నరసింహం

రాత్రి పదకొండు గంటల సమయం... జీరోవాట్ బల్బ్ వచ్చుని కాంతి... సీలింగ్ ఫ్యాన్ చేస్తున్న సన్నని రొద తప్ప ఇల్లంతా ప్రశాంతంగా ఉంది.

ఆ గదిలో రెండు మంచాలు.

ఒక దానిమీద ఏడేళ్ళ పెద్దక్క..ఐదేళ్ళ చిన్నక్క పడుకుని ఉన్నారు.



మరో మంచంమీద నేనూ, నా ప్రక్కన అమ్మ ఆ పక్కనే నాన్నగారూ పడుకుని ఉన్నాం.

నేను పుట్టి - నేటికి పది రోజులే అయింది. అవును పది రోజులే! అందుకే నా పేరు నాకింకా తెలీదు. రేపు మా ఇంట్లో బాలసారె. అప్పుడే పంతులుగారు శుద్ధి పుణ్యాహవాచనం చేసి నాకు పేరు పెడతారని సాయంత్రం మా ఇంటికొచ్చిన ఇరుగు పొరుగు - వారెవరో అనుకోగా విన్నాను.

"ఏవే అమ్మడూ నువు గొప్ప అబద్ధాలకోరువై ఉంటావు అందుకే సీరియల్‌గా ఆడపిల్లను కని పడేస్తున్నావు - బాధపడకులే ఏదో జోక్ చేశానంతే" అంది మా పక్కింటి ఆంటీ.

అమ్మ మాటకు ముఖం చిన్నబుచ్చుకుంది.

"ఆడపిల్ల పుట్టింది కదా పుట్టెడు సమస్యలని ఊరుకున్నాం. అదే మగపిల్లాడైతే నీచేత పెద్ద పార్టీయే పెట్టించేవాళ్ళం." మా నాన్నతో తన మిత్రబృందం సానుభూతి చూపించారు.

ఎందుకో ఆ మాటలు నన్నవమానపరిచినట్లైనాయి. ఒకసారి నా శరీరం కదిలించాను.

సరిగ్గా అప్పుడే టేబులుమీద పెట్టిన వస్తువునేదో ఎలక తన్నుకుపోయింది. ఆ శబ్దానికి నేనీలోకంలోకి వచ్చాను.

అమ్మ ఒకసారి వెనక్కు జరిగే ప్రయత్నంలో నా నడుంమీద వేసిన చెయ్యి తీసి తిన్నగా పడుకుంది.

నాన్న మేల్కొనే ఉన్నారు కాబోలు దుప్పటి సర్దుకుని రెండు చేతులూ తలకింద పెట్టుకుని ఏదో ఆలోచనలో పడ్డారు.

అమ్మ గమనించింది.

ఒకసారి బద్ధకంగా ఆవులించి నాన్నవేపు తిరిగి - "ఏమిటీ? మీరింకా నిద్రపోలేదా?" అంది.

"లేదు." ముక్తసరిగా అన్నారు నాన్న.

"ఏమయింది" అమ్మ మళ్ళీ అడిగింది.

"ఏం కాలేదు - ఆలోచిస్తున్నాను." అన్నారు నాన్న.

"దేన్ని గురించి - ఓహ్ అందుకేనా?" అమ్మ అంది.

"ఔను." బాధగా అన్నారు నాన్న.

అమ్మ మరి మాట్లాడలేదు.

ఆ ప్రశ్నలేమిటో - అమ్మకేమర్థమయి అలా ఊరుకుందో నాకు బోధపడలేదు.

"వేణీ" అమ్మ పేరు నీలవేణి నాన్న అలాగే పిలుస్తారు.

"ఊ" అమ్మ పలికింది.

"రేపు మనం ఏం చేద్దామంటావ్ - మీ తమ్ముడొస్తాడు కదూ..." అన్నారు నాన్న.

"తప్పకుండా వస్తాడు - మీ ఇష్టం." నాన్న వేసిన రెండు ప్రశ్నలకు సమాధానాలు చెప్పాననిపించుకుంది అమ్మ నిరసనంగా.

నాకేం అర్థం కాలేదు. కానీ వాళ్ళకేదో అర్థమయిపోతున్నట్టుంది.

రెండు నిమిషాల తరువాత-

అమ్మ వలవల ఏడ్చింది. అమ్మ భుజం మీద చెయ్యి వేసి నాన్న ఓదారుస్తున్నారు.

నాకింకా అగమ్యగోచరంగా ఉంది. పోనీ విషయమేమిటో అడిగి తెలుసుకుందామనిపించింది. సాహసించలేకపోయాను. నా కళ్ళు కనిపిస్తున్నాయి. చెవులు వినబడుతున్నాయి. మెదడు పని చేస్తోంది - నోటిమాటకే ఈ బాధంతా.

"సరేలే ఎలా జరగవలసింది అలా జరుగుతుంది. నువు పచ్చి బాలింతవి రెస్ట్ తీసుకో" అంటూ నాన్న నిద్రకుపక్రమించారు. అమ్మ కూడా ఆ తరువాత నావేపు తిరిగి పడుకుండిపోయింది. నేనూ నా బుజ్జి కాళ్ళూ చేతుల్నోసారి విదిలించి కళ్ళు మూసుకున్నాను.

ఉదయం తొమ్మిది గంటలైంది.




రోజూ హరివిలాస్ హోటల్‌కు వెళ్ళి టిఫిన్ తినటం గోపాలం అలవాటు. ఈ మధ్య హోటల్లో ఇడ్లీలు భలే వేడిగా ఉంటం గమనించి, "ఏమిటోయ్... ఈమధ్య హోటల్లో ఇడ్లీలు వేడిగా వేస్తున్నారు?"

"స్పెషాలిటీ ఏమీలేదండి. ఎండాకాలంగా!" నమ్రతగా చెప్పాడు సర్వర్.

-పొనగంటి బాలకిషన్
ముస్తాబాదు

ఇల్లంతా హడావుడిగా ఉంది.

అమ్మ నాకు స్నానం చేయించిన తరువాత ఇంత సాంబ్రాణి ధూపం వేసి ఒకచోట చిన్న చదరవేసి పడుకోబెట్టింది.

అమ్మ స్నానం చేసి పట్టుచీర కట్టుకుంది.


నాన్న పట్టుపంచె కట్టుకుని వాణీ కప్పుకున్నారు.

పురోహితులు ఒక పీటమీద కూర్చుని ఏదో పూజా సామగ్రి అమర్చుకుంటున్నారు. చుట్టూ జనం ఇరుగు పొరుగు వారే కాకుండా చుట్టాలు, బంధువులు చాలా మందున్నారు.

పురోహితుని పిలుపుమేరకు అమ్మా నాన్న పీటల మీద కూర్చున్నారు. నేను వెచ్చని అమ్మ పొత్తిళ్ళలో నిద్రపోతున్నాను.

"అక్కా" ఆ పిలుపు మా మామయ్య సారధిది.

అటువేపు చూసింది అమ్మ.



ఒక కంపెనీలో ఇంటర్వ్యూకొచ్చింది శాంత.

"మీ వయసెంత" ప్రశ్నించాడు కంపెనీ మేనేజర్.

"ఇరవై మూడు సంవత్సరాల కొన్ని నెలలు" తెలివిగా చెప్పింది.

"కొన్ని నెలలు అంటే ఎన్ని నెలలు?" అడిగాడు మేనేజర్.

"ముప్పయి ఆరు నెలలు సార్" చిర్నవ్వుతో సమాధానం చెప్పింది.

పొనగంటి రవీందర్
ముస్తాబాద్.

"కలకటా నుండి మీ అమ్మాయికి మంచి గౌను తెచ్చాను. నువ్విప్పుడు అదే వెయ్యాలి." అన్నాడు మామయ్య.

అమ్మా నాన్న ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని "సరే" అన్నారు.

ఆ క్షణంలో నేనూ మా మామయ్యవేపు చూడాలని అనుకున్నాను గానీ వీలుపడలేదు. మా మామయ్యకు నామీద ఎంత ప్రేమో అనుకున్నాను. నేను బోసినోటితో సన్నగా నవ్వుకున్నాను.

అమ్మ నాకా గౌను తొడిగించింది.

అందరూ ఆ గౌను చాలా బాగుందని మెచ్చుకున్నారు. నిజమే ఆ గౌను నాకూ ఎంతగానో నచ్చింది.

"ఒరే సారధీ మీ మేనకోడలికి ఇంత చక్కని గౌను కొన్నావంటే దీన్ని కూడా నువ్వే పెళ్ళి చేసుకుంటావేంట్రా?" అన్నారెవరో.

"సర్లే - అమ్మ పాకానికొచ్చేసరికి అయ్య లోకానికెళ్ళిపోతాడు." అన్నాడు సారధి మామయ్య.

ఆ మాటకు అందరూ నవ్వుకున్నారు.

నేనూ నవ్వేశాను సిగ్గుగా.

విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం అయాక నాకు పేరు పెట్టటానికి ఒక పళ్ళెంలో బియ్యం పోసి అందులో పసుపుకొమ్ము, బంగారు ఉంగరం వేసి నాన్న చేతికందించారు పురోహితులు.

చూడండి. పాప మూలానక్షత్రంలో పుట్టింది. భార్గవి అని పేరు పెడితే అన్వయిస్తుంది. ఇంక మీ ఇష్టం" అన్నారాయన.

"ఆ పేరు చాలా బాగుంది" అక్కడున్న వారంతా అన్నారు.

ఓ పావుగంట తరువాత ఆ కార్యక్రమం పూర్తయి మంగళహారతి పడుతుంటే-

"అక్కా! మీ అందరి సమక్షంలో నాదో చిన్న అభ్యర్థన" అన్నాడు సారధి మామయ్య.

నాన్న అమ్మతో పాటు అందరూ అటువేపు చూశారు.

"అక్కా, బావగారికీ, నీకూ తెలుసు. నా భార్య ప్రసూన ఈ మధ్య పెద్దాపరేషన్‌తో ప్రసవించి బిడ్డను కోల్పోయింది. ఆ ఆపరేషను కారణంగా మరి మాకు పిల్లలు పుట్టే అవకాశం కూడా లేదన్నారు డాక్టర్లు. ఆ బాధతో ఆమె ప్రతి రోజూ పిచ్చిదైపోతోంది. నిజానికి నేనిప్పుడు ఈ మాట చెప్పటం కొంచెం ఇబ్బందికరమే అయినా నా భార్యను రక్షించుకునే మార్గంలో చెప్పక తప్పలేదు. నేను భార్గవి పెంచుకోవాలనుకుంటున్నాను. నాకు మీ బిడ్డను దత్తత చెయ్యగలరా... గతంలో ఒకసారి మిమ్మల్ని మాటతో అభ్యర్థించటం జరిగింది. అక్కా నాకీపాపను దత్తత ఇవ్వకతప్పదు. లేకపోతే నా భార్య..." ఆపై మాటలు చెప్పలేక బావురుమన్నాడు మామయ్య.

ఇంట్లో అందరికీ అతడి అభిరుచి తెలిసి గొంతులు మూగవోయి చూస్తున్నారు.

అమ్మా నాన్న తల దించేసుకున్నారు.

అంటే అర్థాంగీకారం తెలిపినట్లే అనిపించింది. నా గుండె గతుక్కుమంది. "నేను ఈ అమ్మా నాన్నలను విడిచి మామయ్య ఇంటికి వెళ్ళిపోవాలి?" అన్న ఆలోచన నన్ను భయపెట్టింది.

"అక్కా పసిగుడ్డు పెంపకం ఎలా అని బాధపడనవసరంలేదు. నీలాగే నా భార్య కూడా బాలింతరాలె. కాబట్టే పాపకేవిధంగానూ ఫరవాలేదు.

ఒక్క విషయం.

నేను మీకు చాలా దూరంలో ఉన్నానన్న మాటే నిజమే అయినా, నువ్వూ, బావగారూ వీలున్నప్పుడల్లా ఒకసారి చూసివెళ్ళే ఏర్పాట్లు చేస్తాను. అంతేకాదు. పాపను నా ప్రాణంతో సమానంగా పెంచుకుంటాను. కాదనకక్కా..." బాధగా బ్రతిమలాడాడు సారధి మామయ్య.

"అదే నరేనోయ్. చూసి చూసి ఆడపిల్లను పుట్టెడు గండాలున్న మూలానక్షత్రపు పిల్లను పెంచుకుంటానంటావేం, ఇప్పటికే ఆడపిల్ల విషయంలో దేశం చాలా నికృష్ట స్థితిలో ఉంది. ఒక రకంగా నీ ఔధార్యానికి మెచ్చుకోవలసిందే గానీ ఆడపిల్లను పెంచుకుని నువ్వు మాత్రం సుఖపడలేవని నా నమ్మకం" అన్నాడొకాయన.

"ఆగండి! ఆడపిల్లలను అలా చులకన చేసి మాట్లాడకండి. నాకా తారతమ్యాలు లేవు" అన్నాడు మామయ్య.

"నిజమేలే. ఈనాడు పురుషులకంటే స్త్రీలే అన్ని రంగాలలో సమర్థులనిపించుకుంటున్నారు" అంటూ మరొకతనివేపు చూసి కన్ను కొట్టాడొకాయన.

అంతే-

అమ్మ నాన్న కంటతడిపెట్టారు.

నేనూ ఒకసారి కేర్‌మని ఏడ్చాను. వెంటనే అమ్మ నన్ను తన పాలిండ్లలో ముఖం పెట్టి గట్టిగా అదుముకొంది.

***　　***　　***

రాత్రి పది గంటలు దాటింది.

ఇంట్లో అమ్మ నాన్న మామయ్య తప్ప చుట్టాలంతా వెళ్ళిపోయారు.

వాళ్ళ ముగ్గురూ అంతవరకూ ఏం మాట్లాడుకున్నారో ఏమో నేను గమనించలేదు.

ఓ పది నిమిషాల తరువాత అమ్మ తన ఒడిలో నుండి నన్ను తీసి మామయ్య చేతుల్లో పెట్టింది.

నా గుండెలో నన్నని దడలాంటిది పుట్టింది.

ఒకసారి లేచాడు మామయ్య లేస్తూనే నన్ను భుజంమీద వేసుకుని వాకిట్లోకి నడిచాడు.

అమ్మా నాన్న మామయ్యకు వీడ్కోలు చెప్తూనే నన్ను మరోసారి చూశారు.

వారికి మామయ్యతో నేను ఓ పది అడుగులు దూరమయ్యాను. ఇంక చేసేదేంలేక నేను మా మామయ్య భుజం మీద నిద్రకుపక్రమించాను.

ఓ గంట తరువాత కాబోలు-

మా మామయ్య నన్ను భుజం మారుస్తున్నప్పుడు కళ్ళు తెరిచాను.

నేననుకున్నట్టుగా మామయ్య నన్నో ట్రైన్‌లోనో, బస్సులోనో తీసుకెళ్ళటంలేదు. నన్నెత్తుకుని చాలా దూరం నడిచి వెళ్తున్నాడు.

ఆ పరిసరాల్లో మరో జనసంచారం లేదు.

చిమ్మచీకటి - ఏవో చెట్లమీద కొన్ని రకాల పిట్టల అరుపులు.

మామయ్య రోడ్డు విడిచి పొలాలగట్లమీంచి నడక సాగిస్తున్నాడు. ఓ పది నిమిషాల తరువాత ఓ చిక్కని తోటలోకి ప్రవేశించాడు.

అప్పుడు మాత్రం నాకు చాలా భయమేసింది.

"మామయ్య మనమిక్కడికెందుకొచ్చాం" అని అడగాలనుకునే అడగలేకపోయాను.



సేల్స్ భాయ్: మా టూత్‌పేస్ట్ వాడండి సార్ మీ పళ్ళు తెల్లగా మిల మిల మెరుస్తాయ్.

కస్టమర్: నాకు అక్కర్లేదు.

సేల్స్‌భాయ్: ఎందుకని సార్?

కస్టమర్: ఎందుకంటే నాకు మూడు బంగారపు పళ్ళున్నాయ్ అవి కూడా తెల్లగా అయిపోతే నేను భరించలేనయ్యా!

సేల్స్‌భాయ్: ఆ...!?!

-వడాల గోపీకృష్ణ
జిన్నూరు

తరువాతో పెద్ద మామిడిచెట్టు కిందోగుడ్డ పరిచి నన్నక్కడ పడుకోబెట్టి ఒకసారి నావేపు చూశాడు మామయ్య.

నా గుండె గుభేల్‌మంది.

అదేపూరో నన్నక్కడ మామయ్య ఎందుకు పడుకోబెట్టాడో నేనూహించలేకపోతున్నాను.

రెండు నిమిషాల తరువాత మామయ్య రెండడుగులు ముందుకు నడిచాడు.

మళ్ళీ నాలో టెన్షన్ పెరిగిపోయింది.

మరో రెండడుగులు - నాలుగు - పది అయ్యబాబోయ్ మామయ్య తిరిగి వెళ్ళిపోతున్నాడు.

"మామయ్యా నన్నొదిలి వెళ్ళిపోతున్నాడేం ఎక్కడికి? నాకిక్కడ ముళ్ళు గుచ్చేస్తున్నాయి. పైగా నాకు పూర్తిగా బట్టలు కూడా విప్పేసి పడుకోపెట్టేశావు. ఇక్కడ బోల్డు చీమలున్నట్టున్నాయి. నాకవి కరిచేస్తున్నాయి. ఏవో పురుగులు చెట్టుమీదనుండి పడుతున్నాయి. పాములు కూడా వచ్చేస్తాయేమో. ఇదంతా అడవిలా ఉంది. మామయ్య త్వరగా రా... ఓహ్ నాకు మాటలురావు. నా ఏడుపులో భావం మామయ్యకు అర్థం కావటంలేదేమో... భగవంతుడు నాకేది దారి...



"అయ్యో! అబ్బాయి మూర్ఛపోయాడు నీళ్ళు చల్లండీ!" గుంపులోంచి అరిచారొకరు.

"భలేవారేసార్ ఆగడాన్కి నీళ్ళులేకే మూర్ఛపోయాడు - మళ్ళీ నీళ్ళు చల్లమంటారేంటీ?" ప్రశ్నించారు మరొకరు.

-సి.హెచ్. మృత్యుంజయ
పోచంపల్లి

"అమ్మా నువు నన్ను మామయ్యను పెంచుకునేందుకే ఇచ్చావు కదూ మరి మామయ్య తనతోపాటు తన ఊరు తీసుకెళ్ళకుండా ఇక్కడే వదిలేశాడేం అమ్మా... అయ్యో అమ్మ కూడా దగ్గర లేదే...

నాన్నా... అమ్మా...

ఓహ్ అర్థమయింది.

మామయ్య ఈ పని కావాలనే చేశాడు. బహుశా మరి తిరిగిరాడు... నిజంగానా?...

నిజమే అయి ఉంటుంది.

ఓ వారం క్రితం అమ్మ నాకు తన ఒడిలో పెట్టి పాలిస్తుంటే-

నన్ను చూసి మా పొరిగింటావిడ ముఖం చిట్లించుకుని అమ్మతో మళ్ళీ ఆడపిల్లనే కన్నావా తల్లీ ఏం ఇప్పుడున్న కష్టాలు చాలవా?" అంది.

ఆ మాటకు అమ్మ కంట తడిపెట్టింది.

ఆ తరువాత మరో దుర్మార్గురాలు - "నువు చాలా పొరపాటు చేశావ్ ఇప్పుడందుబాటులో ఉన్న ఆధునిక వైద్య పరీక్షల ద్వారా నీ కడుపులో పెరిగేది ఆడపిల్లని తెలుసుకుని అబార్షన్ చేయించుకుంటే నీకీనొప్పులు పడే బాధ, సంఘంలో ఈ ఎత్తిపొడుపు మాటలు ఉండకపోను కదా..." అంది.

ఆడపిల్లమీద ఈ విధమైన ఈసడింపుతో రకరకాల మనుషులు రకరకాలుగా మా అమ్మముందర మాట్లాడారు. బహుశా ఆ ప్రభావంతోనే అమ్మ నన్ను దూరం చేసుకోవాలని ప్రయత్నించిందేమో.

బృహస్పతికున్న బుద్ధిచాతుర్యం, భూమాతకున్న సహనం స్త్రీకి ప్రకృతికి ప్రసాదించిన వరాలంటాయి శాస్త్రాలు.

నిజానికి తనకు జన్మనిచ్చింది కూడా ఒక స్త్రీయేనన్న విషయాన్ని విస్మరించి స్త్రీని చులకన చేసి మాట్లాడే సమాజానికి స్త్రీ ఒక ఆదిశక్తియే వారి అంతుచూసే రోజు ఎప్పుడొస్తుందో కదా...

నేను మరి ఆలోచించలేకపోయాను.

నక్కలో, పెద్దపులులో, పాములో తనని మరి కొద్ది క్షణాల్లో చీల్చిపారేస్తాయన్న విషయం గ్రహించి భయంతో కళ్ళు మూసుకున్నాను.

తెలతెలవారుతోంది. పగడాలు చేతుల్లో ఉన్నాను. పగడాలు తన భార్యకు నన్ను చూపుతూ - "నానలా బైటకని బయలుదేరితే ఓ సెట్టుకాడ ఈ పసిగుడ్డు కనిపించినాది. ఏ రాచ్చసి నా కూతురో కనేసి పారేసినట్టున్నాదీ బిడ్డని. రోజులు మారిపోతున్నాయి. కామం కావాలంతన్నారు. కడుపు వొద్దంతన్నారు. పాపం ఇంత సక్కని బిడ్డని అడివిలొగ్గేసిన ఆ పాపిష్టిదాయి ఊసేల గానీ మనం పెంచుకుందామేటి" అంటూ పగడాలు నావీపు నిమురుతూ, తల రాస్తూ అతడి భార్య చేతికందించాడు.

ఆమె ముఖంలో ఆనందం.

అంతే!

నాకు వారిద్దరూ దైవసమానుల్లా కనిపించారు. నేను రెండు చేతులెత్తి నమస్కరించాలనుకుంటూనే కళ్ళు మూసి తృప్తిగా ఊపిరి పీల్చాను.